THE INTERNATIONAL ASSOCIATON OF
LIONS CLUBS
DISTRICT 316 D

We Serve

DISTRICT GOVERNOR'S NEWS LETTER
AUGUST, 2019

కృష్ణా లయన్

రైతు సేవ

Ln. **Y.P.C. PRASAD,** PMJF
DISTRICT GOVERNOR



Ln. **RAMARAO MUTYALA**
EDITOR

ఏప్రిల్-7, 2019 న జిల్లా కన్వెన్షన్‌లో 2019-20 సంవత్సరానికి తన నూతన కేబినెట్‌ని ప్రకటిస్తున్న
జిల్లా గవర్నర్ లయన్ వై.పి.సి. ప్రసాద్





7-4-2019 న లయన్స్ జిల్లా 316డి జిల్లా కన్వెన్షన్ జరిగింది. Ln. వై.పి.సి. ప్రసాద్ జిల్లా గవర్నర్‌గా, Ln. పుట్టగుంట వెంకట సతీష్‌కుమార్ ప్రథమ వైస్ గవర్నర్‌గా, Ln. దేవినేని జోనీకుమారి ద్వితీయ వైస్ గవర్నర్‌గా ఎన్నికయ్యారు.

ఈ సమావేశంలో జిల్లా గవర్నర్ Ln. వై.పి.సి. ప్రసాద్ తన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. Ln. గద్దె శేషగిరి, Ln. డా॥ వై. గాంధి, Ln. వి.వి. సుబ్బారావు, Ln. బి. జగన్‌మోహనరావులను కేబినెట్ కార్యదర్శులుగా, Ln. కారంపూడి రమేష్, Ln. నర్రా సాయిబాబు, Ln. పోలవరపు వెంక ట్రావు, Ln. తుమ్మల రమేష్‌బాబులను కోశాధి కారులుగా నియమిస్తున్నట్లు ఆయన ప్రకటిం చారు. ఇతర ముఖ్యమైన కేబినెట్ సభ్యుల జాబితా ను కూడా ప్రకటించడం జరిగింది.

'Thank a Farmer' అనేది తన నినాదంగా గవర్నర్ ప్రకటించారు.







Ln. Y.P.C. PRASAD, PMJF
DISTRICT GOVERNOR

Ln. P.V. Sateesh Kumar, MJF
1st VICE DISTRICT GOVERNOR

Ln. Devineni Joni Kumari, PMJF
2nd VICE DISTRICT GOVERNOR

కృష్ణా లయన్ రైతు నేస్తం
జిల్లా గవర్నర్ న్యూస్ లెటర్
ఆగస్ట్ - 2019

రైతుకి సహకరిద్దాం - కృతజ్ఞత ప్రకటిద్దాం



లయనిజంలో చేరి ప్రజలకు, సమాజానికీ సేవ చేయడమే ఒక మహాభాగ్యం కాగా, లయనిజంలో ఒక జిల్లాకు గవర్నర్ కావడం మరెంతో అదృష్టం. అటువంటి అదృష్టాన్ని నాకు అందించిన మన జిల్లాలోని లయన్ మిత్రులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

ప్రతిష్టాత్మకమైన మన లయన్స్ జిల్లా 316డి కి ఎందరో అతిరథ మహారథులు నేతృత్వం వహించారు. జిల్లాకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. అటువంటి నాయకుల వారసునిగా ఈ జిల్లాకి నేతృత్వం వహించడమంటే సామాన్య విషయం కాదని మీకూ తెలుసు. గత నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ... మరొక అడుగు ముందుకు వేయాలంటే గొప్ప కృషి చేయవలసి ఉంది. అయితే అనునిత్యం వెన్నంటి ఉండే నాయకులు, సభ్యుల సహకారంతో ఎంతటి లక్ష్యాలనయినా సులభంగా అధిగమించగలమనే నమ్మకమూ ఉంది.

ప్రతి సంవత్సరం - ప్రతి గవర్నర్‌కీ సేవా కార్యక్రమాలలో తమ తమ ప్రాధాన్యతలు ఉంటాయి. ఎవరి అభిరుచి ఏదయినా, ఎటువంటి ప్రాధాన్యాలున్నా చివరికి అది సేవారూపంలోనే బయటికొస్తుంది. సహజంగా రైతు కుటుంబంలో జన్మించిన నేను ఈ సంవత్సరం రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలనేది నా ప్రధమ ప్రాధాన్యతగా నిర్ణయించుకున్నాను. 'రైతే దేశానికి వెన్నెముక' అని చెప్పబడే మన దేశంలో నేడు రైతులు ఎంతో దీన స్థితిలో ఉన్నారు. తాను దయనీయ స్థితిలో ఉండి కూడా ఇతరుల కడుపు నింపడంలో రైతు అప్పుడూ, ఇప్పుడూ 'నేనున్నానంటూ' మనకు సహకరిస్తున్నాడు. అటువంటి రైతు పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండడం అనేది మన బాధ్యత. ఈ ఆలోచనతోనే ఈ సంవత్సరం గవర్నర్ స్లోగన్‌గా Thank a Farmer అనే నినాదాన్ని ఎంచుకోవడం జరిగింది. నినాదం రైతు ప్రాధాన్యతను చూపిస్తున్నప్పటికీ సేవ, స్నేహం కలగలిసి ఉండే అన్ని కార్యక్రమాలూ ఈ నినాదంలోని అక్షరాలలో ఉన్నాయి. దీని పూర్తి వివరణ 11వ పేజిలో చూడవచ్చు. మన సభ్యత్వాన్ని పెంచుకోవడం దగ్గర నుంచి, చిన్న పిల్లలు కేన్సర్ బారిన పడకుండా తీసుకోవలసిన కార్యక్రమాల వరకూ విభిన్నమైన కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ఈ నినాదానికి అనుగుణంగా ఈ సంవత్సరమంతా తమ కార్యక్రమాలను రూపొందించుకోవలసిందిగా క్లబ్‌ల నాయకులందరికీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉత్సాహవంతుడైన యువకుడు లయన్ పుట్టగుంట వెంకట సతీష్‌కుమార్ ప్రథమ వైస్ గవర్నర్‌గాను, ఎన్నో సంవత్సరాలుగా నిరవధిక సేవాకార్యక్రమాలతో తలమునకలై ఉంటూ తన శక్తియుక్తులను లయనిజంలో సేవాకార్యక్రమాలకే అంకితం చేసిన లయన్ దేవినేని జోనికుమారి ద్వితీయ వైస్ గవర్నర్‌గానూ నా టీమ్‌లో ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను. లయనిజంకి సంబంధించిన పనులను తమ స్వంత పనులుగా భావించి, సేవలందించే కేబినెట్ సహచరులు పదుల సంఖ్యలో ఉండడం నా ఈ సేవా యాత్రను సులభతరం చేస్తుందనే విషయంలో నాకు ఏమాత్రం సందేహం లేదు.

గతంలో న్యూస్‌లెటర్ ఎడిటర్‌గా, డిస్ట్రిక్ట్ డైరెక్టరీ ఎడిటర్‌గా అనుభవం ఉన్న లయన్ ముత్యాల రామారావు ఈ న్యూస్‌లెటర్‌కి సంపాదకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. క్లబ్ నాయకులందరూ తగిన శ్రద్ధ తీసుకుని, తమ కార్యక్రమాల వివరాలను సంపూర్ణంగా అందిస్తేనే ఈ న్యూస్‌లెటర్‌ని ప్రతినెలా సమగ్రంగా, క్రమం తప్పకుండా తీసుకురాగలం.

ఎంతో ఉత్సాహంగా ఈ లయనిస్టిక్ సంవత్సరాన్ని ప్రారంభించిన లయన్ మిత్రులు ఇదే స్ఫూర్తితో సంవత్సరం అంతా పనిచేసి, సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని, మన జిల్లాని ఉన్నత స్థాయిలో నిలపడానికి తమ వంతు సహకారం అందించాలనీ కోరుతున్నాను.

Y.P.C. Prasad

(లయన్ వై.పి.సి. ప్రసాద్)
జిల్లా గవర్నర్

We Serve



ఏప్రిల్-28, 2019 న జిల్లా కేబినెట్ సభ్యులకు శిక్షణా తరగతులు

20-4-2019న జిల్లా కార్యవర్గ సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కేబినెట్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ చిగురుపాటి వరప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు పాస్ట్ గవర్నర్స్ ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టీగా హాజరై, చక్కటి సూచనలు అందజేసారు.

జిల్లాలోని రీజియన్ ఛైర్స్‌పర్సన్స్ అందరూ తమ తమ రీజియన్‌లలోని ప్రెసిడెంట్, సెక్రటరి, ట్రెజరర్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.



















ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ శిక్షణా తరగతులు



రీజియన్స్ - 1,6,8,11



రీజియన్స్ - 2,3,4



రీజియన్స్ - 5,7,9,10

మే-30, 2019 న జరిగిన ప్రీ-కేబినెట్ మీటింగ్ దృశ్యాలు





జిల్లా గవర్నర్ లయన్ వై.పి.సి. ప్రసాద్ అధ్యక్షతన 30-5-2019న జిల్లా ప్రీ కేబినెట్ మీటింగ్ జరిగింది. కొత్త లయనిస్టిక్ సంవత్సరంలో సేవా కార్యక్రమాల నిర్వహణ గురించి, గవర్నర్ ప్రోగ్రామ్‌లోని అంశాలను గురించీ చర్చించడం జరిగింది. 2019-20 సంవత్సరానికి కంటెస్ట్ రూల్స్, ఇతర అంశాలపై చర్చ జరిగింది.

కేబినెట్ సభ్యులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని, చక్కటి సూచనలు, సలహాలూ అందజేసారు.







ఆర్.సి., జడ్.సి. ఇంటరాక్షన్ సమావేశాలు





ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనడానికి బయలుదేరుతున్న జిల్లా గవర్నర్‌కు మే-30, 2019 న వీడ్కోలు, అభినందన సభ





ఇటలీలో జరిగే ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనడానికి బయలు దేరుతున్న జిల్లా గవర్నర్ లయన్ వై.పి.సి. ప్రసాద్ గారికి వీడ్కోలు సభ 30-5-2019న జరిగింది. సమావేశానికి జిల్లా ప్రథమ వైస్ గవర్నర్ లయన్ పుట్టగుంట వెంకట సతీష్‌కుమార్ అధ్యక్షత వహించగా, పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ చిగురుపాటి వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ లయన్ దేవినేని జోనీకుమారి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్, పలువురు లయన్ నాయకులు, జిల్లాలోని లయన్ సభ్యులూ ఈ కార్యక్రమానికి హాజరై లయన్ వై.పి.సి. ప్రసాద్ దంపతులకు వీడ్కోలు పలికారు. జిల్లా గవర్నర్ 'పిన్'ని, జిల్లా మినీ డైరెక్టరీనీ ఆవిష్కరించడం జరిగింది.





అమెరికాలో ఇల్లినాయిస్‌లో జరిగిన గవర్నర్స్ స్కూలింగ్ దృశ్యాలు









ఢిల్లీలో జరిగిన ఇంపాక్ట్ ప్రోగ్రామ్‌లో...





ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ పెరేడ్ దృశ్యాలు











లయన్స్ క్లబ్స్ - సేవాకార్యక్రమాలు, ఇన్‌స్టలేషన్స్



లయన్స్ క్లబ్ ఆఫ్ బెజవాడ మానవత



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీమ్



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ అంజలి



లయన్స్ క్లబ్ ఆఫ్ వి.ఆర్.కె. నగర్ మహిళ



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ డైమండ్స్



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్



లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సంగమం



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ రాయల్



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ విజేత



లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ విజేత



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్



లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సంగమం

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రోగ్రామ్ 2019-20

జనం ఆశించిన దానికంటే ఎక్కువగా పనిచేయగలిగితే అద్భుతమైన విజయాలను కైవసం చేసుకోగలమని 102వ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ (2019-20) లయన్ డా॥ జంగ్ యుల్ చోయ్ అంటారు.



Dr. Jung-Yul Choi
International President

మన సేవలలో ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన అంశాలు:

స్పెషాలిటీ క్లబ్‌లు

లయన్స్ క్లబ్‌లు తమ తమ సమాజాలలో విస్తృతమైన సేవలు అంది స్తున్నప్పటికీ చాలా క్లబ్‌లు మామూలు క్లబ్‌లుగానే ఉంటున్నాయి. అయితే కొన్ని క్లబ్‌లు విలక్షణంగా వున్న ఒక ప్రత్యేక ప్రాంతం, ఒక లక్ష్యసాధన లేదా ప్రాంతీయ ప్రాతిపదికల ఆధారంగా స్థాపించబడు తున్నాయి. స్థానిక ప్రజల పరిస్థితికి అనుగుణంగా ప్రత్యేకమైన క్లబ్‌లు ఏర్పాటు చేసుకోడానికి అనుమతించడం జరుగుతుంది. వివరాలకు lionsclubs.org/SpecialtyClubs చూడండి.

వయో భేదం లేని సభ్యత్వం

మన సభ్యులు రకరకాల సంస్కృతులకు, జీవన విధానాలకు, వివిధ వయో వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సంవత్సరం మన క్లబ్‌లను మరింత బలోపేతం చేయడానికి, రానున్న రోజులలో యువ తను, అనుభవశీలురైన సీనియర్లనూ మన క్లబ్‌లలోకి ఆహ్వానించడం జరుగుతుంది. తద్వారా మనకు వివిధ తరాల సభ్యత్వ పద్ధతి, జనాన్ని సమైక్యపరచడం, వారి నైపుణ్యాలను, అనుభవాన్నీ మెరుగుపరచడంతో పాటు మరిన్ని సేవలు అందజేయడానికి అవకాశం లభిస్తుంది. lionsclubs.org/InviteMembers ను దర్శించి మీమీ క్లబ్‌ల సభ్యత్వా లను పటిష్ట పరచుకోండి.

ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు

కొత్త అవసరాలు ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్‌లు మరింతగా ఐక్యం కావడానికి కొత్త అవకాశాలను కలుగజేస్తున్నాయి. వీటిని అంది పుచ్చుకోవడం ద్వారా మనం మానవజాతి ఎదుర్కొంటున్న చాలా ముఖ్యమైన సమస్యలను పరిష్కరించగలం. ఈ సంవత్సరం అన్ని క్లబ్‌లూ వారి సేవలను మరింతగా విస్తరించేందుకు, వారి కమ్యూ నిటీలను మరింతగా విస్తృతపరచడం మరియు అందుబాటులోని వనరులను మరింత సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రోత్సహిస్తున్నాం. మరిన్ని వివరాలకు lionsclubs.org/GlobalCauses చూడండి.

సేవాపథంలో ప్రయాణం

రండి... తెలుసుకోండి, పరిశీలించండి, కార్యరంగంలోకి దూకండి, ఆనందోత్సాహాలు పొందండి. మన కొత్త సేవాపథంలో ప్రయాణం కోసం ఈ నాలుగు దశలను అనుసరించండి. మన లయన్స్ కోసం ఒక సమగ్రమైన ప్రపంచవ్యాప్తమైన అవసరాలు, అవకాశాలు, లభించే మద్దతు, వనరులు... వీటిని బాగా ఉపయోగించుకునేలా మీరూ ప్రయాణం ప్రారంభించండి. ఇంకా పూర్తి సమాచారం కోసం lions clubs.org/ServiceJourney చూడండి.

మాకు అండగా నిలిచి, మమ్మల్ని ప్రోత్సహించండి

300 మిలియన్ల అమెరికన్ డాలర్లు సమీకరించడానికి CAMPAIN 100 అనేది లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ యొక్క మూడు సంవత్సరాల కార్యక్రమం. మన వనరులను పెంచుకోవడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా లయన్స్ సేవలను సాధికారికంగా అందించడానికి దీనిని తయారుచేసుకున్నాం. మనం ఈ కార్యక్రమం రెండవ సంవ త్సరంలోకి ప్రవేశించాం. ప్రతి ఒక్కరూ వారి శక్తిమేరకు ఈ కార్య క్రమానికి సహకరించేలా ప్రోత్సహిస్తూ మన గమనాన్ని కొనసాగిం చాలి. మీరూ మాతో కలవడం ద్వారా మనకు చాలా అవసరమైన కమ్యూనిటీలలో దీర్ఘకాలిక మార్పు, ఉత్సాహాన్ని తీసుకురావచ్చు. lcif.org/Donate ద్వారా మీ సహకారాన్ని అందించవచ్చు.

లయన్స్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 316 నాయకులు - 2019-20



Ln. A.V.R. PRASAD
Chairperson



Ln. Dr. M. SRINIVASA RAO
Vice Chairperson



Ln. V. RAVINDRANATH
Secretary



Ln. Y.P.C. PRASAD
Treasurer

జిల్లా గవర్నర్ ప్రోగ్రామ్ 2019-20



2019-20 సంవత్సరానికి మన జిల్లా గవర్నర్ లయన్ వై.పి.సి. ప్రసాద్ గారి కార్యక్రమం

THANK A FARMER

The journey is never ending. Increase the membership

1917 లో మెల్విన్ జోన్స్ సంకల్పంతో ఈ వంద సంవత్సరాలలో 14 లక్షల 50 వేల సేవాతత్పరులను సభ్యులుగా చేర్చుకుని దినదినాభివృద్ధి చెందుతోంది లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్. ప్రాంతీయ, రాజకీయ భావాలకతీతంగా 210 దేశాల్లో సేవలందిస్తున్న లయన్స్ క్లబ్‌లలోనికి 'మానవ సేవే మాధవసేవ' అని నమ్మే మన తోటి వారిని సభ్యులుగా ఆహ్వానిద్దాం. నూతన క్లబ్‌లను స్థాపిస్తూ, ఉన్న సభ్యులను నిలుపుకుంటూ ఈ సేవా సామ్రాజ్యాన్ని విస్తరింపచేద్దాం.

Habituate the principles of Good Citizenship

మహాత్మాగాంధీ, స్వామీ వివేకానంద, గౌతమ బుద్ధుని వంటి మహనీయులను ప్రపంచానికి అందించిన ఈ భరతభూమిలో పుట్టడం మన అదృష్టం. తోటివారి పట్ల సానుభూతి, గౌరవభావం, నమ్మకం, నీతి, నిజాయితీ వంటి విలువలు కలిగిన పౌరులుగా మనల్ని మనం తీర్చిదిద్దుకుందాం. ప్రతి లయన్ సభ్యుడూ ఉత్తమ పౌరునిగా తన బాధ్యతలను నిర్వర్తించాలని ఆశిస్తోంది 'లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్'.

Active interest in the Welfare of the Community

'లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్' ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. ఇందులో సభ్యులుగా ఉండడం మనకు గర్వకారణం. ప్రతి సభ్యుడూ తన సమయం, జ్ఞానం, తన ఆర్థిక వనరులలో కొంత భాగం సమాజ హితం కొరకు వెచ్చించడం కొరకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ఆపదలో, అవసరంలో ఉన్నవారికి నేనున్నానని భరోసా కల్పించడం ప్రతి లయన్స్ సభ్యుని బాధ్యత.

Network the clubs in the Bonds of Friendship

సేవాభావం, స్నేహం – ఈ రెండూ ప్రతి సభ్యునికీ ఉండవలసిన లక్షణాలు. మన క్లబ్‌లోని సభ్యులతో స్నేహసంబంధాలు కలిగి ఉందాం. మన క్లబ్‌లోని సభ్యులతో పాటు జిల్లాలోని ఇతర లయన్స్ సభ్యులతో సత్సంబంధాలను కలిగి స్నేహపూర్వక వాతావరణంలో లయన్స్ సేవలను విస్తరింపజేయాలి.

Keen to participate in Open Discussion

మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. భిన్నవర్గాలకు చెందినవారిని సభ్యులుగా చేర్చుకుని, వారి మనోభావాలను గౌరవించాలి. క్లబ్ స్థాయిలో గాని, జిల్లా స్థాయిలోగాని సభ్యుల అభిప్రాయాలను పరిగణిస్తూ చర్చల ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి.

Agriculture is the way of our Life

అన్ని కాలమాన పరిస్థితులను, ప్రకృతి విపత్తులనూ తట్టుకొని, వందల, వేల గంటల సమయాన్ని పగలనక, రేయనకా – ఎండనక, వాననకా శ్రమించి పంటలు పండించడం ద్వారా మనకు ఆహారాన్ని అందిస్తున్నాడు రైతు. కేవలం రెక్కల కష్టమే కాక అనేక సామాజిక, మానసిక, ఆర్థిక వత్తిడులకు లోనై తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నాడు నేటి రైతు. వ్యవసాయ వృత్తిని అత్యంత గౌరవ ప్రదమైనదిగా గుర్తించి, అన్నదాతకు అండగా నిలుద్దాం.

Fascinate youth towards quality life

నేటి యువతే రేపటి భవిష్యత్తు. వ్యక్తిగత క్రమశిక్షణ, శారీరక, మానసిక ఆరోగ్యం, నడవడిక, జాతీయభావం, సమాజ సేవ వంటి వాటిపై అవగాహన కల్పించడం ద్వారా యువత విలువలతో కూడిన ఉత్తమ జీవన విధానాన్ని అలవరుచుకొనేటట్లు తీర్చిదిద్దాలి. లయన్స్ క్వెస్ట్, కెరీర్ గైడెన్స్ వంటి కార్య క్రమాల ద్వారా యువత చక్కటి జీవన విధానాన్ని అలవర్చుకోవడంలో మన వంతు చేయూతనిద్దాం.

Against darkness to be the Knights of the Blind

1925 జూన్ 30న అమెరికాలో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో హెలెన్ కెల్లర్ పిలుపు మేరకు అంధత్వ నిర్మూలన కొరకు విశిష్ట సేవలం దిస్తున్నది లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్. చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకూ అన్ని వయసుల వారికీ కంటి పరీక్షలు నిర్వహించి – వైద్యం, కళ్ళజోళ్లు అందించడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా పర్మెనెంట్ ప్రాజెక్ట్‌ల ద్వారా 1520 క్లబ్‌లు కంటి ఆసుపత్రులను నెలకొల్పి, ఇప్పటివరకూ 90 లక్షలకు పైగా శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా అంధత్వ నిర్మూలనలో యోధానుయోధులుగా మన లయన్స్ గుర్తింపు సాధించారు.

Relieving the hunger to make our community Hunger Free

ప్రపంచవ్యాప్తంగా 80 కోట్ల మంది ఆకలితో నిద్రిస్తున్నారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. అందులో 20 కోట్లమంది భారతదేశంలోనే ఉన్నారు. ఆహార వృధాని తగ్గించి, అన్నార్తులకు అందించడంలో లయన్స్ విశేష కృషి చేస్తున్నారు. రిలీవింగ్ హంగర్ కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలని పిలుపునిస్తోంది లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్.

My earth is my life. Protect its environment

భగవంతుడు అన్ని జీవజాతులకూ కావలసిన గాలి, నీరు తదితర ప్రకృతి వనరులన్నిటినీ కల్పించాడు. కానీ మనిషి అవగాహనా రాహిత్యంతో, విపరీత కోర్కెలతో ప్రకృతి వినాశనానికి కారణమవుతున్నాడు. ఇప్పటికే అనేక రకాల కలుషితాల వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటోంది. చెట్లు పెంచడం, నీటి వృధాను అరికట్టడం, వాహన కాలుష్యాన్ని తగ్గించడం మొదలైన విషయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, మన పుడమిని కాపాడుకుందాం.

Exercise and diet can Halt Diabetes

మారుతున్న ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి వంటి కారణాల వల్ల నేడు చాలామంది మధుమేహ వ్యాధిగ్రస్తులవుతున్నారు. జీవన విధానం, ఆహారపు అలవాట్లు మార్చుకోవడం, ప్రతి నిత్యం వ్యాయామం మొదలైన విషయాలపై అవగాహన కల్పించడం, తొలిదశలోనే వ్యాధిని గుర్తించడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు. మధుమేహ నివారణ కొరకు లయన్స్ నాయకులంతా తమ వంతు కృషి చేయవలసినదిగా కోరుతున్నాము.

Reach the children with Paediatric Cancer

సమాజంలో నేడు మరొక తీవ్రమైన ఆరోగ్య సమస్య 'కేన్సర్'. చిన్నపిల్లలు కూడా కేన్సర్‌కి గురికావడం ఆందోళన కలిగిస్తున్న విషయం. తొలిదశలోనే గుర్తించడం ద్వారా ఈ వ్యాధి బారిన పడిన 85 శాతం పిల్లలను ఈ మహమ్మారి బారి నుండి కాపాడవచ్చు. లయన్స్ నాయకులు చొరవ చూపి, చిన్నపిల్లలకు కూడా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం ద్వారా కేన్సర్‌కి గురైన వారిని తొలిదశలోనే గుర్తించడం ద్వారా వారి బాల్యపు చిరునవ్వులను తిరిగి వారికి బహుమతిగా అందిద్దాం.

ఎడిటోరియల్

రండి... ఉత్సాహంగా కదలండి...

లయనిజం అంటే సేవ చేయడం, స్నేహం పరిధి పెంచుకోవడమే ప్రధాన ఆశయాలుగా మనం చెప్పుకొంటూ ఉంటాం. లయనిజంలో చేరిన వారందరూ తమ శక్తి కొలదీ సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటారు. మనం ఆశించకపోయినా కొత్త స్నేహితులు వచ్చి మనతో కలుస్తూనే ఉంటారు. అయితే ఈ రెండిటినీ మించిన మరొక ముఖ్యమైన బాధ్యతను మన లయన్ మిత్రులందరూ కలిసి లయనిజం ద్వారా తీసుకోవలసిన అవసరం ఉంది.

నానాటికీ నాశనమవుతున్న సామాజిక విలువలను కాపాడడం, ప్రజలలో సామాజిక స్పృహను కలిగించడం, సమాజాన్ని ఉత్తమ మార్గం వైపు మళ్లించడం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం.

రైతు సమస్యలను గుర్తించడం, మనకు వీలైన సహాయాన్ని అందించడం ఈ సంవత్సరం మన సేవా కార్యక్రమాల్లో ప్రధాన అంశంగా ఉండాలనేది మన గవర్నర్ గారి ఆకాంక్ష. అన్ని సేవా కార్యక్రమాల మాదిరిగానే జిల్లాలోని క్లబ్‌లన్నీ ఈ సంవత్సరం కనీసం ఒకటి – రెండు కార్యక్రమాలయినా రైతుకు సహకరించే కార్యక్రమాలు తీసుకుంటే బావుంటుంది. ముఖ్యంగా రూరల్ ప్రాంతాలలోని క్లబ్‌లు ఈ విషయంలో మరింత చొరవ చూపాలి. రైతుల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన పరికరాలను సమకూర్చడం దగ్గర్నుంచి, రైతు సదస్సులు నిర్వహించి, వ్యవసాయంపై ఆధునిక పరిజ్ఞానాన్ని అందించడం వంటి కార్యక్రమాలు తీసుకోవచ్చు.

ప్రపంచాన్ని వణికిస్తున్న మరో సమస్య 'పర్యావరణ' సమస్య. మనం చేతులారా పర్యావరణాన్ని పాడుచేసుకుంటూ మనం కూర్చున్న చెట్టుకొమ్మను మనమే నరుక్కుంటున్నాం. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం నుంచి – నీటి వృధాని అరికట్టడం వరకూ వివిధ సమస్యలపై అవగాహనా సదస్సులు నిర్వహించి, మన వంతు కృషి చేయాలి. ఎవరికో చెప్పడం కాదు, మనమూ ఆచరించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. పర్యావరణాన్ని పరిరక్షించగలిగితే మనం ముందు చెప్పుకున్న లక్ష్యాన్ని కూడా సాధించినట్లే. పర్యావరణంలో సమతుల్యత ఉంటే అసలు రైతుకి ఎటువంటి సమస్యా రాదు.

చేయడానికి ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. ఉత్సాహంగా ముందుకు కదలడమే తరువాయి. శక్తివంచన లేకుండా సేవ లందించడం ద్వారా ఈ లయనిస్టిక్ సంవత్సరం మీకు మధురానుభూతులు అందించాలని ఆశిస్తున్నాను. ఈ న్యూస్‌లెటర్ ద్వారా మీ కార్యక్రమాలకు ప్రాచుర్యం కలిగించే అవకాశం నాకు అందించిన మన గవర్నర్ లయన్ వై.పి.సి. ప్రసాద్ గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



లయన్ **ముత్యాల రామారావు**
ఎడిటర్

జిల్లా గవర్నర్ బాధ్యతలు స్వీకరణ

జిల్లా గవర్నర్ లయన్ వై.పి.సి. ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌కి హాజరై తిరిగి వచ్చిన తరువాత జిల్లా కార్యాలయంలో జూలై 11, 2019 న బాధ్యతలు స్వీకరించారు.











Printed and published by Ln. YPC Prasad, on behalf of The International Association of Lions Clubs - District 316D, Governor Pet, Vijayawada -2.
Editor: Ln. Ramarao Mutyala. Printed at Ratna Printing Works, Vijayawada. FOR PRIVATE CIRCULATION ONLY